జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉద్యమకారులు

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

కృష్ణకాలనీ, డిసెంబర్ 9: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ల్యాదెండ్ల గట్టయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు బోయిని రాజన్న యాదవ్ కోరారు. శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులకు జిల్లా కేంద్రంలో ఇంటిస్థలం, అమరుల కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగంతోపాటు రూ.25వేల ఆర్థికసాయం, గుర్తింపు, హెల్త్, పెన్షన్‌కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. టీయూఎఫ్ నాయకులు పోలోజు సత్యనారాయణ, ప్రభాకర్, బడితల స్వామి, యశోద, సరస్వతి, సారయ్య, రాజిరెడ్డి, శంకర్, సభావత్ నాగరాజు, ఓదెలు, లక్ష్మణ్, లచ్చయ్య, సుదర్శన్ పాల్గొన్నారు.

గర్భిణులకు టీకాలు

మహదేవపూర్, డిసెంబర్ 9 : మండలంలోని అంబటిపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం గర్భిణులు, ఐదేండ్ల లోపు చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయించాలని సూచించారు. కార్యక్రమంలో సూరారం పల్లె దవాఖాన డాక్టర్ సముద్రాల విజయ్ కుమార్, హెల్త్ సూపర్ వైజర్ మాషూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు శ్రీలత, శ్రీదేవి, కనకదుర్గ, శైలజ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తపాలా సమ్మెను విజయవంతం చేయాలి

కృష్ణకాలనీ, డిసెంబర్ 9 : ఈనెల 12 నుంచి ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త నిరవధిక సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని హనుమకొండ డివిజన్ కార్యదర్శి బొడ్డు వెంకటేశ్వర్లు కోరారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ పోస్టాఫీస్ ఆవరణలో దేశ వ్యాప్త నిరవధిక సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటల పని దినాలు కల్పిస్తూ పెన్షన్‌ను అమలు చేయాలన్నారు. అలాగే తపాలా ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, 2016 జనవరి నుంచి టీఆర్‌సీఏ, కమలేశ్ చంద్ర సిఫారసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, లక్ష్మీనారాయణ, నిర్మల, రఘు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మంత్రిని కలిసిన కాంగ్రెస్ యువజన నాయకులు

మహదేవపూర్, డిసెంబర్ 9 : రాష్ట్ర ఐటీ, ఇండస్ట్రీస్, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు గోమాస సచిన్, పలువురు కాంగ్రెస్ యూత్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న నాయకులు

సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 9 : చిట్యాల మండలం జడల్‌పేట గ్రామానికి చెందిన బండారి రవీందర్ ఇటీవల మృతిచెందగా శనివారం భూపాలపల్లి జిల్లా సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం బాధిత కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. పిల్లల చదువులకు తోడ్పాటునందిస్తానని ట్రస్ట్ నిర్వాహకుడు గుర్రపు రవీందర్ ఈ సందర్భంగా భరోసానిచ్చారు. కార్యక్రమంలో సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ, ఉపాధ్యాయులు మొగిలి, రాజు, నరేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్

మృతుల కుటుంబాలకు పరామర్శ

చిట్యాల, డిసెంబర్ 9 : మండలంలోని పలు గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను జడ్పీటీసీ గొర్రె సాగర్ శనివారం పరామర్శించారు. జడల్‌పేట మాజీ సర్పంచ్ బొట్ల మొగిలి, ఒడితలకు చెందిన నన్నట్లు పెద్ద శంకరయ్య, చింతకుంటరామయ్యపల్లికి చెందిన గూడెపు చిన్ని తిరుపతిల పార్థివదేహాల వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట ఉపేందర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

నేడు వైద్య శిబిరం

రేగొండ, డిసెంబర్ 9 : మండల కేంద్రంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు స్థానిక సర్పంచ్ నిషిధర్‌రెడ్డి తెలిపారు. కార్మికశాఖ ఆధ్వర్యంలో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, కార్మికులు వినియోగించుకోవాలన్నారు.

కృష్ణకాలనీ : జిల్లా కేంద్రంలో కేక్ తినిపించుకుంటున్న నాయకులు

ఘనంగా సోనియా జన్మదినం

- కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ
- చిత్రపటాలకు కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం

కృష్ణకాలనీ, డిసెంబర్ 9 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియా చిత్ర పటానికి క్షీ రాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన కాం గ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎ ర్రవెల్లి విలాస్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షు డు కట్కం అశోక్, మైనా ర్టీ బ్లాక్ అధ్యక్షుడు అప్రర్ ఖురేషీ, మైనార్టీ అధ్యక్షుడు ఎజాస్, ప్రధాన కా ర్యదర్శి ఇర్షాద్, సలావుద్దీ న్, నయీం, రాఘవేం ద్ర, చేకుర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల : మండల కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండా శ్రీకాంత్, వైనాల రవీందర్, సదయ్య, కొయ్యల చిరంజీవి, వంగ నరేశ్, రాజేశం, బాలయ్య, క్రాంతి, యశ్వంత్, అనిల్, మహేశ్, తోట గట్టయ్య, సంపత్, కిరణ్, మహేశ్, రాజయ్య, కుమార్, సంపత్ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో..

కాళేశ్వరం : కాళేశ్వరంలోని శ్రీపాదరావు విగ్రహం వద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చే సి స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ మమతానాగరాజు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అశోక్, మాజీ ఎంపీపీ బందెల సత్తమ్మ పాల్గొన్నారు.

మహాముత్తారంలో..

మహాముత్తారం : మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా ని ర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పక్కల సడువలి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట దేవేందర్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ లింగమల్ల శారదాదుర్గయ్య, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, మండల మహిళా అధ్యక్షురాలు జాటోత్ కీర్తిబాయి, గడ్గం రాజబాపు, ముక్కెర రాజమల్లు, నజీర్‌ఖాన్, మేకల మల్లయ్య, రామ్‌నారాయణగౌడ్, జాడి రాజయ్య, గుంపుల రామయ్య, వేముల మధూకర్ తదితరులు పాల్గొన్నారు.

కాటారంలో..

కాటారం : మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాం ధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బొమ్మ సమ్మిరెడ్డి, జే కరుణాకర్‌రావు, మధుసూదన్‌రెడ్డి, ఇంతియాజ్ బేగ్, నాగుల తిరుపతి, అలీ, జా గిరి లక్ష్మణ్, లింగయ్య, సమ్మయ్య, రవీందర్, పంతకాని స మ్మ య్య, కంకనాల తిరుపతిరెడ్డి, గద్దె రవి, ప్రభాకర్‌రెడ్డి, ఆటో శేఖ ర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని గారెపల్లి అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సోని యా చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీ పీ పంతకాని సమ్మయ్య, మండలాధ్యక్షుడు వేముల ప్రభాకర్‌రెడ్డి, సందీప్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

టీయూఎఫ్ ఆధ్వర్యంలో..

మల్హార్ : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండలంలోని తాడిచర్ల, కొయ్యూర్‌లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యాదండ్ల గట్టయ్య, బోయిని రాజయ్య, పోలోజు సత్యనారాయణ, ముడితనపెల్లి ప్రభాకర్, బండారి యశోద, చొప్పరి రాజు, ఎస్‌కే చాంద్ పాషా, ముద్రవేణి కిష్టయ్య, కొండ్ర సారయ్య, సంతోషం రాజిరెడ్డి, బండారి శంకరయ్య, మునుగు నగేశ్, తోకల గ ణేష్, ఊట్నూరి రమేశ్, గుంటుక వసంత, లకావత్ సవేందర్, కొండ రాజమ్మ, మమత, రాము ఎడ్ల, మహేందర్ వేల్పుల, గడ్డం ప్రేమ్ కుమార్, లకావత్ తిరుపతి నాయక్, బొమ్మ మల్లారెడ్డి, మహ్మద్ ఖలీముద్దీన్, గడ్డం పోచయ్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

మొగు.ళ్లపల్లి

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆకుతోట కుమారస్వామి, ఎర్రబెల్లి పున్నం చందర్, ఏలేటి సదాశివరెడ్డి, జయపాల్, నర్సింహబూరెడ్డి, రఫీ పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపురం టౌన్ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అశోక్, ఐఎన్‌టీయూసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేగొండలో..

రేగొండ : మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చే సి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుంటోజు కిష్టయ్య, మేకల భిక్షపతి, కోలెపాక సాంబయ్య, గండి తిరుపతి, ఎడ్లు శ్రీనివాస్, బొట్లు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాటారంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు